# "కన్నె పాటలు"

- శ్రీ రాయప్రోలు సుబ్బారావు

## సరస్వతీ

తల్లిరో ! సరస్వతీ ! నిను
ఉల్లములలో నిలిపి కొలుతుము

చదువులకు సంగీతములకు
సదమల స్వామిని వనీ
తల్లిరో సరస్వతీ !

శబ్దములు ముత్యాలవలె నీ
పాలవెల్లువలోన తేలెను
గీతమాయెను మీది మీగడ
చేతనము చిగిరింపగన్
తల్లిరో !

అక్షరములై పుస్తకములో
గానమై కలకంఠి ముఖమున
తానమాలయి వీణతంత్రుల
వెలసె నీ తొలినుడువుతే
తల్లిరో !

నూరు రేకులు పారపిచ్చిన
తెల్లతామర పువ్వు తిన్నెను
మల్లెపువ్వుల చీరె తాలిచి
కూరుచున్న యశోధరీ !
తల్లిరో !

పాల నీళ్ళను వేఱుపఱిచే
హంసపై స్వరహార మల్లుచు
వేదవీధుల మీద తిరిగే
భగవతీ ! శ్రీ భారతీ !
తల్లిరో !

నీదు కిన్నెరవంటి కంఠము
నీదు సుశ్రుతినొప్పు స్వరమును
హంస నేర్పును చిలుక పలుకును
మా కొసంగుము శారదా!

శ్రీ రాయప్రోలు సుబ్బారావు గారు "కన్నె పాటలు" అని ఒక అద్భుత మయిన గేయ రచన చేసారు. అందులోని పాటలు ఒకటొకటిగా మీ ముందుకు తీసుకుని రావాలి అని ఈ చిరు ప్రయత్నం.

ఎక్కడయినా తప్పులు ఉంటే సరిదిద్దమని కోరుతూ, ఈ పాటలు ఇక్కడ ప్రచురించటానికి అభ్యంతరాలు ఉన్నచో తప్పక తెలియచెయ్యమని విన్నపము. ఇలా ప్రచురించటం వల్ల కలిగిన అసౌకర్యానికి క్షమాపణలతో ఈ ప్రతి ఇక్కడి నుంచి తొలగించబడుతుంది అని విన్నపించుకుంటున్నాను.

పీటి కాపీ రైటు సంగతి నాకు తెలియదు, కానీ మన తెలుగు వారందరికీ, అడుగడుగునా అద్భుత మయిన రచనా సౌందర్యం ఉట్టిపడుతూన్న ఈ అచ్చ తెనుగు పాటలు చేరువ అవ్వాలి అనే ఉద్దేశ్యంతో మొదలుపెట్టిన ఈ చిరు ప్రయత్నానికి మీ వంటి సహృదయుల నుంచి సహకారం ఉంటుంది అని ఆశిస్తూ

భవదీయుడు

వంశీ

Keywords: SrI rAyaprOlu subbarAo gAri rachanalu, rAyaprOlu subba rAo, telugu lO kanne pATalu, telugu lO pATalu, saraswati ammavARu, veeNA, yaSOdharI, SArada ammavARu, hamsa naDaka, ciluka paluku, bhagavatI, kalakanThi